

వివరాలు మెయిన్‌లో

**మేడేను విజయవంతం చేయండి**

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
మంగళవారం | 21 ఏప్రిల్ , 2026 | పేజీలు : 07

# ఇన్సినిరేటర్, శానిటరీ ప్యాడ్ వెండింగ్ మిషన్లను వినియోగించాలి

## కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** ఇన్సినిరేటర్ (ప్యాడ్ బర్నింగ్), శానిటరీ ప్యాడ్ వెండింగ్ మిషన్లను కళాశాలల, పాఠశాలలు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సూచించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బేటీ బచావో బేటీ పడావో ఫండ్ నుండి కొనుగోలు చేసిన మిషన్లను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధారణంగా వాడి పారేసిన శానిటరీ ప్యాడ్లలో ప్లాస్టిక్, రసాయనాలు ఉంటాయని ఇవి భూమిలో కరగడానికి చాలా సంవత్సరాలు పడుతుందని అన్నారు. బర్నింగ్ మిషన్లు వీటిని తక్కువ సమయంలో బూడిదగా మారుస్తాయని, దీనివల్ల భూమి కలుషితం కాదని, వాడిన ప్యాడ్లను బయట పారేయడం వల్ల బ్యాక్టీరియా చేరి వ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు. ఈ మిషన్లు ఉండటం వల్ల వారు ఎవరికి తెలియకుండా, సులభంగా వాటిని డిస్పోజ్ చేయవచ్చని ఇది వారికి మానసిక ప్రశాంతతను, ఆత్మవిశ్వాసాన్ని ఇస్తుందన్నారు. జిల్లాకు 40



ఇన్సినిరేటర్ (ప్యాడ్ బర్నింగ్) మిషన్లు, 20 శానిటరీ ప్యాడ్ వెండింగ్ మిషన్లు వచ్చాయని వాటిని కళాశాలలకు, పాఠశాలలకు అందించడం జరుగుతుందన్నారు. త్వరలో అన్ని కళాశాలలకు, పాఠశాలలకు సరఫరా చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కె. సీతారామారావు, జడ్పి సిఈఓ శిరీష, ఏసిడిపిఓ కిరణ్మయి, జిల్లా కోఆర్డినేటర్ చైతన్య తదితరులు పాల్గొన్నారు.

**సమాజంలో సౌభ్రాతృత్వం పెంపొందించేందుకు కృషి చేయాలి : కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్**

**ప్రజాపక్షం/సూర్యాపేట :** బసవేశ్వరుడి ఆశయాలను అనుసరించి సమాజంలో సౌభ్రాతృత్వం పెంపొందించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సూచించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సద్దల చెరువు (మిని ట్యాంక్ బండ్) వద్ద వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మహాత్మా శ్రీ బసవేశ్వర జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కలెక్టర్ హాజరై బసవేశ్వరుడి చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఐసిసి సభ్యులు సర్వోత్తమ్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీఉల్లా, వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి నరసింహ, తహశీల్దార్ కృష్ణయ్య, మున్సిపల్ కమీషనర్ హన్మంత రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ శ్రీనివాస్ పాల్గొన్నారు.



# భారత జనగణన- 2027 నిర్వహణకు ప్రజల సహకారించాలి

## నల్లగొండ జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** భారత జనగణన 2027 నిర్వహణకు సంబంధించి ప్రజల సహకారం కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసిందని నల్లగొండ జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్ సోమవారం తెలిపారు.జనగణన చట్టం,1948, జనగణన నియమాలు,1990 ప్రకారం ఈ కార్యక్రమం నిర్వహించబడుతుందని, జనగణన దేశంలోని గ్రామాలు , పట్టణాల స్థాయిలో గృహ పరిస్థితులు,జనాభా,విద్య, మతం, ఉపాధి, వలసలు, జనన రేటు వంటి ముఖ్యమైన సమాచారాన్ని సేకరించే ప్రధాన ప్రక్రియని ఈ డేటా ప్రభుత్వ విధానాల రూపకల్పన,అభివృద్ధి కార్యక్రమాలు, నియోజకవర్గాల పునర్విభజన మరియు రిజర్వేషన్లకు ఉపయోగపడుతుందని అన్నారు.ప్రతి గృహ యజమాని జనగణన అధికారులకు సహకరించి గృహంపై గుర్తులు లేదా సంఖ్యలు వేయడానికి అనుమతించాలని.అధికారులిచ్చే ఫారాన్ని పూర్తి చేసి, నిజమైన వివరాలతో సమర్పించాలని కోరారు. జనగణన ద్వారా సేకరించిన వ్యక్తిగత సమాచారం పూర్తిగా గోప్యంగా ఉంచబడుతుందను, ఎటువంటి కోర్టులో సాక్ష్యంగా ఉపయోగించబడదని,అందువల్ల ప్రజలందరూ జనగణన కార్యక్రమంలో చురుకుగా పాల్గొని ప్రభుత్వానికి సహకరించాలని ఈ సందర్బంగా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

**ధాన్యం కొనుగోలును మరింత వేగవంతం**

రబీ ధాన్యం కొనుగోలును మరింత వేగవంతం చేసినట్లు జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ తెలిపారు.కొనుగోలు కేంద్రాలలో కొనుగోళ్ల వేగవంతంతో పాటు, రైస్ మిల్లుల వద్ద అన్లోడింగ్ కూడా వేగవంతం చేసేందుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.తనతో పాటు,అదనపు కలెక్టర్ తహసిల్దార్లు, సీనియర్ అధికారులు కొనుగోలు కేంద్రాలను,రైస్ మిల్లులను సందర్శించి ఎప్పటికప్పుడు కొనుగోలు చేసిన ధాన్యాన్ని లారీల ద్వారా రైస్ మిల్లులకు పంపించడం, రైస్ మిల్లులకు వచ్చిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు ఆన్‌లోడ్ చేసుకునే విధంగా ప్రత్యక్షంగా మిల్లులకు వెళ్లి పరిశీలిస్తున్నట్లు తెలిపారు.

# ప్రజల భాగస్వామ్యంతోనే స్వచ్ఛ-హరిత నల్లగొండ సాధ్యం

## పారిశుద్ధ్య పనులను ఆకస్మికంగా తనిఖీ చేసిన మున్సిపల్ కమిషనర్ శరత్ చంద్ర

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** ప్రజల సహకారం లేకుండా స్వచ్ఛహరిత నల్లగొండ లక్ష్యం సాధ్యం కాదని మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ బి. శరత్ చంద్ర స్పష్టం చేశారు.నల్లగొండ నగరాన్ని పరిశుభ్రంగా,పచ్చదనంతో కూడిన ఆదర్శ నగరంగా తీర్చిదిద్దే లక్ష్యంతో సోమవారం పట్టణంలోని 12వ,27వ,28వ డివిజన్లలో పారిశుధ్య కార్యక్రమాలను ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈసందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆదేశాల మేరకు,మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మార్గదర్శకాలతో నల్లగొండను ఆదర్శ నగరంగా తీర్చిదిద్దేందుకు పలు చర్యలు చేపడుతున్నామని తెలిపారు.రోడ్ల స్వీపింగ్,డ్రైన్లలో సిల్ట్ తొలగింపు,డోర్ టు డోర్ చెత్త సేకరణ,పారిశుధ్య నిర్వహణ పనులను క్షుణ్ణంగా పరిశీలించిన కమిషనర్,ఎక్కడా చెత్త పేరుకుపోకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.శానిటరీ సూపర్వైజర్లు ప్రతి రోజూ ఫీల్డ్ మానిటరింగ్ నిర్వహించి పారిశుధ్య కార్యకలాపాలను పర్యవేక్షించాలని,ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు, సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో శానిటరీ సూపర్వైజర్ గడ్డం శ్రీనివాస్,శానిటరీ జవాన్ కె.పరశురామ్, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.



# నిర్ణీత గడువులోపు ఓటరు జాబితా సవరణ

## అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** ప్రత్యేక ఓటరు జాబితా సవరణలో భాగంగా మ్యాపింగ్‌ను వేగవంతం చేసి నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ జరిగిన అనంతరం అధికారులతో మాట్లాడుతూ ప్రస్తుతం జిల్లాల్లో అర్బన్ ప్రాంతాల్లో 59 శాతం, గ్రామీణ ప్రాంతాల్లో 79 శాతం పురోగతి నమోదైందన్నారు.బీఎల్‌వోలను ఉపయోగించి డోర్ టు డోర్ సర్వే నిర్వహిస్తున్నామని,సూపర్వైజర్లు సిబ్బందితో సమన్వయం చేస్తూ పనిని పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. మున్సిపాలిటీలలో జవాన్ల సహకారం తీసుకుంటూ, కాలనీలలో అధ్యక్షుల ద్వారా ప్రజలను చైతన్యపరుస్తూ ఎస్ఐఆర్ పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పా రు. ఇం కా వెనుకబడిన (వీక్) ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక ప్రణాళికలతో పని వేగవం తం చేస్తామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై .అశోక్ రెడ్డి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.




**మే 3 న జరిగే నీట్ ప్రవేశ పరీక్షకు అన్ని ఏర్పాట్లు చేయాలే**

నీట్ ప్రవేశ పరీక్షకు అన్ని ఏర్పాట్లు చేయాలని స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై .అశోక్ రెడ్డి అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మే3 న నిర్వహించే నీట్ పరీక్షపై అధికారులతో సమావేశం నిర్వహించారు.పరీక్ష నిర్వహణలో ఎలాంటి తప్పులు దొర్లకుండా పక్కాగా ప్రణాళికలు అమలు చేయాలని ఆదేశించారు.మే 3న మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పరీక్ష జరుగుతుందని,జిల్లాలో మొత్తం 2,318 మంది అభ్యర్థులు హాజరుకానున్నట్లు తెలిపారు.ఎన్‌జీ కాలేజ్,ఉమెన్స్ డిగ్రీ కాలేజ్,మహాత్మా గాంధీ యూనివర్సిటీ పరిధిలో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అభ్యర్థులు పరీక్షకు ఒక నిమిషం ఆలస్యమైనా అనుమతి ఉండదని స్పష్టం చేశారు.ఈసమావేశంలో ఏఎస్‌పి రమేష్,నీట్ పరీక్ష జిల్లా కోఆర్డినేటర్ కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపల్ శ్రీనివాసులు,సెంటర్ సూపర్డెంట్లు,విద్యాశాఖ మున్సిపల్ కమిషనర్ వైద్య శాఖ అధికారులు పాల్గొన్నారు.

# న్యాయం అందించడానికి గ్రీవెన్స్ డే ఒక మంచి వేదిక

## ఎస్‌పి శరత్ చంద్ర పవర్

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా పోలీసు అధికారులకు తెలియజేయడానికి గ్రీవెన్స్ డే ఒక మంచి వేదికగా పనిచేస్తుందని జిల్లా ఎస్‌పి శరత్ చంద్ర పవార్ పేర్కొన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన మొత్తం 28 మంది బాధితులు తమ సమస్యలను ఎస్పి కి వివరించారు.ప్రతి పిటిషన్‌ను జాగ్రత్తగా విన్న జిల్లా ఎస్పి సంబంధిత అధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ఆలస్యం చేయకుండా,చట్టపరమైన విధానాల ప్రకారం త్వరితగతిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్‌పి మాట్లాడుతూ ప్రజలకు న్యాయం అందించడం పోలీసు శాఖ ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. ప్రతి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.అదేవిధంగా, ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం నమ్మకంతో పోలీసు శాఖను సంప్రదించాలని, పోలీసు అధికారులు ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటారని తెలిపారు.



## ఎంపిపి, జడ్పిటిసి స్థానాలు ఎస్టీలకు కేటాయించాలి

**ప్రజాపక్షం/గరిడేపల్లి:** రానున్న ఎంపిపి, జడ్పిటిసి రిజర్వేషన్ కేటాయింపుల్లో గరిడేపల్లి మండలానికి ఎంపిపి, జడ్పిటిసి స్థానాలను ఎస్టీ రిజర్వ్డ్ కేటాయించాలని బిఆర్ఎస్ మండల ఎస్టీసెల్ అధ్యక్షులు సందీప్ నాయక్ అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గరిడేపల్లి మండల ఏర్పడిన నాటి నుండి ఇప్పటి వరకు ఎస్టీలకు స్థానాలను కేటాయించకపోవడం పోవడం దారుణమన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ఎంపిపి, జడ్పిటిసి ఎన్నికల్లో మండలంలోని గిరిజనులకు కేటాయించాలని కోరారు. ఎస్సీ, బిసి, సామాజిక వర్గాలకు చెందిన ఈ పదవులు పొందారని, కేవలం గిరిజనులు మాత్రమే ఇప్పటి దాక అనుభవించలేకపోయారని అన్నారు. ఈ కార్యక్రమంలో గుగులోతు నీలా హేమ్లా నాయక్ బాలునాయక్, నరేందర్‌నాయక్, రవీందర్‌నాయక్, రామన్ నాయక్, నాగునాయక్ పాల్గొన్నారు.

## 15 రోజుల్లోనే పూర్తిచేసిన అధికారులు



**ప్రజాపక్షం/గరిడేపల్లి:** గరిడేపల్లి మండలం వెలిదండ గ్రామ పరిధిలో కీతవారిగూడెం నుండి మునగాల మండల కేంద్రానికి నూతనంగా నిర్మించిన రహదారిలో వెలిదండ వద్ద ఉన్న బ్రిడ్జి సమీపంలో కొంత భాగం రహదారి మిగిలి ఉంది. ఈ సమస్యను ఇటీవల హుజూర్‌నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీలో సర్పంచ్ చెనగాని సాంభయ్య నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వినతిరూపంలో సమర్పించారు. ఈ విషయమై వెంటనే స్పందించిన మంత్రి సంబంధిత అధికారులకు అదేశాలు జారీ చేయడంతో కేవలం 15 రోజుల వ్యవధిలోనే మిగిలిన రహదారి పనులు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా వెలిదండ గ్రామ ప్రజలు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఎమ్మెల్యేపై ఆరోపణలు మానుకోవాలి

**ప్రజాపక్షం/అడ్డగూడూరు** :గ్రామపంచాయతీ తీర్మానంతో చెరువుమట్టి తరలిస్తున్నారు ఎమ్మెల్యే మందుల సామేలు పై ఆరోపణలు చేస్తే ఊరుకోం అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నిమ్మనగోటి జోజి అన్నారు. సోమవారం మండలకేంద్రంలో ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ నేతలు ప్రెస్ మీట్ పెట్టిఎమ్మెల్యే పై ఆరోపణలు చేసిన విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నేతలు స్పందించి మాట్లాడుతూ బిఆర్ఎస్ పది సంవత్సరాల కాలంలో బిక్కేరువాగులో ఇసుక దోపిడీ జరిగింది చెరువులు మిషన్ కాకతీయ పేరుతో చెరువుల్లో మట్టితీయకుండా బిల్లులు స్వహాచేసారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నిమ్మనగోటి జోజి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నర్సిరెడ్డి, సర్పంచ్‌లు ముక్కాంల శ్రీకాంత్, రాచకొండ రమేష్, చిత్తలూరి సోమనారాయణ, చేడే అంబేద్కర్, బాలశౌరి, సీనియర్ నాయకులు వల్లంభట్ల రవీందర్ రావు పాల్గొన్నారు.



## ఫైర్ స్టేషన్‌కు నూతన వాహనం అందిస్తాం



**ప్రజాపక్షం/కోదాడ:** విపత్తుల సమయంలో అగ్నిమాపక సిబ్బంది చేస్తున్న సేవలు అభినందనీయమని కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని బాలాజీనగర్‌లో అగ్నిమాపక కార్యాలయంలో గత వారం రోజులుగా నిర్వహించిన అగ్నిమాపక వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రాణ, ఆస్తి నష్టాలను నివారించడంలో అగ్నిమాపక సిబ్బంది పాత్ర ఎంతో కీలకమని అన్నారు. కోదాడ ఫైర్ స్టేషన్‌కు త్వరలోనే సరికొత్త ఫైర్ ఇంజన్ వాహనాన్ని మంజూరు చేయించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సిబ్బంది, బాలాజీనగర్ ప్రజల కోసం కార్యాలయ ఆవరణలో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. మున్సిపల్ చైర్మన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు మాట్లాడుతూ అగ్నిమాపక సిబ్బంది నిరంతరం ప్రజల భద్రత కోసమే కృషి చేస్తూ అత్యవసర సమయాల్లో సేవలు అందించడం గర్వకారణమన్నారు. అంతకు ముందు కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లీశ్వరి, జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు, జిల్లా అగ్నిమాపక అధికారి వై.కృష్ణారెడ్డి, స్టేషన్ అగ్నిమాపక అధికారి డాక్టర్ బాబు, స్థానిక కౌన్సిలర్ రామిశెట్టి ఉదయశ్రీ హరిప్రసాద్, చైతన్యనాయక్, మున్సిపల్ కమిషనర్ రమాదేవి, సిబ్బంది పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్‌ను సందర్శించిన తహసీల్దార్ సరిత



**ప్రజాపక్షం/మునగాల:** ప్రజాపాలన, ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా సోమవారం తహసిల్దార్ సరిత మోడల్ స్కూల్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల హాజరు, విద్యార్థుల హాజరు, ఇతర రికార్డుల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ బూర సైదయ్యగౌడ్ ప్రధాన సమస్యలైన వ్యవసాయ భూముల నుంచి పాఠశాలలోకి చేరుతున్న నీటి ప్రవహానికి సంబంధించిన డ్రైనేజీ సమస్య, మరుగుదొడ్లకు సంబంధించిన సెప్టిక్ ట్యాంక్ నిర్మాణం అవసరం తదితర విషయాలు వారి దృష్టికి తేగా సానుకూలంగా స్పందించి పరిష్కారానికి సహకరిస్తానని అన్నారు. అనంతరం 14 సంవత్సరాలు నిండిన బాలికలకు హెచ్‌పిసి మునగాల మెడికల్ ఆఫీసర్ రవీందర్‌నాయక్ ఇతర సిబ్బంది విద్యార్థులకు అందిస్తున్న వ్యాక్సినేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉపాధ్యాయులు, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## నేరేడుచర్లలో ప్రొఫెసర్ జయశంకర్‌సార్ బడిబాట



**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** ప్రొఫెసర్ జయశంకర్‌సార్ బడిబాట కార్యక్రమంలో భాగంగా సోమవారం నేరేడుచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు బట్టు మధు ఆధ్వరయంలో పట్టణంలోని పలు ఆవాస ప్రాంతాల్లో ఇంటింటి ప్రచారంతో బడిబాట కార్యక్రమ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మున్సిపల్ కమిషనర్ నాగరాజు, మున్సిపల్ వైస్ చైర్మన్ నూకల సందీప్‌రెడ్డి లు మాట్లాడుతూ మెరుగైన విద్యాబోధన, విద్యార్థుల సర్వేతో ముఖాభివృద్ధికి అవసరమైన అంశాల నిర్వహణ, అన్ని వసతులు, సదుపాయాలు, ప్రభుత్వ పాఠశాల్లలోనే ఉంటాయని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలన్నారు. అనంతరం కరపత్రాలు అందిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 9వ వార్డు కౌన్సిలర్ శ్రీకాంత్, 12వ వార్డు కౌన్సిలర్ అబ్దుల్ కలీం, ఉపాధ్యాయులు రషీద్‌ఖాన్, జానకిరాములు, శౌరి, వెంకటేశ్వరరావు, నర్సింహరావు, అన్నపూర్ణ, మాదవి, నాగమణి, అశ్రోన్, భానుమతి, వెంకటరెడ్డి, బికోజి, యాదగిరి, రామ్మూర్తి, బాలు, శ్రీనివాస్, వినోద్ పాల్గొన్నారు.

## బయోమెట్రిక్ విధానం అమలు చేయాలి



**ప్రజాపక్షం/పాలకవీడు:** ఎన్నికలలో పారదర్శకతను పెంచేందుకు బయోమెట్రిక్ విధానాన్ని తప్పనిసరిగా అమలు చేయాలని సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలం శూన్యంపాడు గ్రామానికి చెందిన లా కాలేజీ విద్యార్థి నక్కా శ్రీనివాస్ తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు సమర్పించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికల ప్రాముఖ్యతను గుర్తు చేస్తూ, ప్రస్తుతం కొన్ని ప్రాంతాల్లో డూప్లికేట్ ఓటింగ్, బోగస్ ఓటింగ్ ఇతరుల పేర్లతో ఓటు వేయడం వంటి అక్రమాలు జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. భారత రాజ్యాంగంలోని అర్టికల్ 243కె, 243జడ్ఎ ప్రకారం స్వతంత్ర, నిష్పక్షపాత ఎన్నికలు నిర్వహించడం రాష్ట్ర ఎన్నికల సంఘం బాధ్యత అని తెలిపారు. ఎన్నికల పారదర్శకత కోసం ప్రతి పోలింగ్ కేంద్రంలో ఫింగర్ ప్రింట్, ఐరిస్ ఆధారతి బయోమెట్రిక్, ధృవీకరణ వ్యవస్థను ప్రవేశపెట్టాలని, ఓటరు గుర్తింపు ప్రక్రియను ఆధునిక సాంకేతికతతో బలోపేతం చేయాలని సూచించారు. ఈ అంశంపై నిపుణుల కమిటి ఏర్పాటు చేసి సమగ్ర నివేదిక ఆధారంగా తగిన విధాన నిర్ణయం తీసుకోవాలని ఆయన కోరారు.

## ఐకెపి సెంటర్ ప్రారంభం



**ప్రజాపక్షం/రామన్నపేట** : రామన్నపేట మండల పరిధిలోని ఉత్తటూరు గ్రామంలో ఐకెపి సెంటర్ ప్రారంభం చేశారు. ఇట్టి కార్యక్రమంలో ముఖ్య అతిథి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కర్నాటి స్వామి, గ్రామ సర్పంచ్ కోళ్ల రామకృష్ణ, ఉపసర్పంచ్ జెట్టి కృష్ణ, సంఘబంధం అధ్యక్షురాలు చెరుకు వసంత, వార్డు సభ్యులు పోతుల మత్స్యగిరి, మేడి నరసింహ, మల్లెబోయిన నరసింహ, మాజీ సర్పంచ్ జంగిలి అంజయ్య, జెట్టి బాల మల్లయ్య పాల్గొన్నారు.



## ప్రీ స్కూల్ గ్రాడ్యుయేషన్ డే


**ప్రజాపక్షం/పాలకవీడు:** ప్రతి సంవత్సరం జూన్ నెల నుండి ఏప్రిల్ నెల సిలబస్ ప్రకారం 0405 సంవత్సరాల పిల్లలు, 0506 సంవత్సరాల పిల్లలు బడికి సంసిద్ధతకు పూర్తిగా వారు పాఠశాలకు వెళ్లే విధంగా వారి అంగన్‌వాడీ స్కూల్‌లో సంసిద్ధం చేయడం జరిగిందని సర్పంచ్ అందె సుధా, ఉప సర్పంచ్ క్రిష్టిపాటి సైదిరెడ్డి, అంగన్‌వాడీ టీచర్ జానకమ్మ అన్నారు. సోమవారం మండల పరిధిలోని బొత్తలపాలెం గ్రామ అంగన్‌వాడీ పాఠశాలలో ప్రీ స్కూల్ గ్రాడ్యుయేషన్ డే వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లల మేదో వికాసానికి వారి మనోభవాలకతీతంగా పోలీస్, డాక్టర్, లాయర్, ఐసిఎస్ అధికారుల వేషాదారణలో పిల్లలు ప్రతిభ కనబర్చారు. 5సంవత్సరాలు నిండిన పిల్లలకు అంగన్‌వాడీ స్కూల్ బదిలీ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బాబు, మాధురి, కావేరి, జానకమ్మ, హైమవతి, అంజలి, రజిని, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వ్యాక్సిన్ తప్పనిసరిగా వేసుకోవాలి



**ప్రజాపక్షం/అర్వపల్లి** : సర్వేకల్ క్యాన్సర్ నివారణ కొరకు ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న హెచ్‌పివి వ్యాక్సిన్‌ను 14 సంవత్సరాలు పూర్తి చేసుకొని 15 సంవత్సరాలలోపు ఉన్న బాలికలు తప్పనిసరిగా వేయించుకోవాలని తహశీల్దార్ బి. శ్రీకాంత్ సూచించారు. సోమవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆయన వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈ వ్యాక్సిన్‌పై ఆరోగ్య సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తల ద్వారా అవగాహన కల్పించాలని సూచించారు. ప్రభుత్వం మహిళల్లో బ్రెస్ట్ క్యాన్సర్, సర్వేకల్ క్యాన్సర్ కేసులు పెరుగుతున్నాయని ఈ వ్యాక్సిన్ ద్వారా వాటిని నివారించవచ్చన్నారు. సిహెచ్‌ఓ బిచ్చు నాయక్, ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కాలభైరవ విగ్రహ ప్రతిష్టాపన





**ప్రజాపక్షం/పెన్‌పహాడ్** : మండల కేంద్రంలోని శివాలయంలో సోమవారం కాలభైరవ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఉదయం గణపతి పూజతో ప్రారంభమైన మహోత్సవం, శాస్త్రోక్తంగా జరిగిన కాలబైరవ విగ్రహ ప్రతిష్టాపన, శాంతి కళ్యాణంతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులందరికి తూడి వెంకట రంగారెడ్డి, శివరాత్రి లక్ష్మిశేఖర్‌ల ఆధ్వర్యంలో అన్న ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కమిటి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## పోషకాహారం తీసుకోవాలి



**ప్రజాపక్షం/అర్వపల్లి** : గర్భిణీలు, బాలింతలు, మూడు సంవత్సరాల లోపు పిల్లలకు ప్రభుత్వం అందించే పోషకాహారం తప్పక పొందాలని గ్రామ సర్పంచ్ కర్నాటి వెంకన్న కోరారు. సోమవారం మండలంలోని రామన్నగూడెం గ్రామ అంగన్‌వాడీ కేంద్రంలో జరిగిన పోషక పక్వాడ సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ పుష్పలత, ఉపసర్పంచ్ లింగంపల్లి రవీందర్, వార్డు సభ్యులు తవిటి సైదులు, ఆశా కార్యకర్త శైలజ, విఓఏ సరిత, ఆరోగ్య లక్ష్మి కమిటి సభ్యులు పాల్గొన్నారు.

# దేశ్ ముఖి మహిళా ఆర్మీ డిగ్రీ కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి** : యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మండలంలోని దేశ్ ముఖి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ మహిళా ఆర్మీ డిగ్రీ కళాశాల 2026/27 విద్యా సంవత్సరానికి గాను ప్రవేశాలు ప్రారంభమైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.కే.శ్రీలత ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత కలిగిన మహిళా అభ్యర్థులు ఈ నెల 20వ తేదీ నుండి 30వ తేదీ వరకు కళాశాలలో నేరుగా దరఖాస్తులను సమర్పించాలని పేర్కొన్నారు. అర్హతలు.. తెలంగాణ ఇంటర్మీడియట్ విద్యా బోర్డు లేదా తత్సమాన సంస్థ నిర్వహించిన సీనియర్ ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్ష 2026 కు హాజరైన మహిళా అభ్యర్థులై ఉండాలి. వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో రూ. లక్షా యాభై వేలు, పట్టణ ప్రాంతాల్లో రూ. 2 లక్షలు మించకుండా ఆదాయ ధృవీకరణ.అభ్యర్థి ఎత్తు 152 సెం.మీ. కంటే ఎక్కువగా ఉండాలి.బరువు 43 నుండి 58 కిలోల మధ్య ఉండాలి.మే 1వ తేదీ నుండి 6వ తేదీ వరకు శారీరక ధారుడ్య పరీక్ష, వైద్య పరీక్ష ,రాత పరీక్ష, ముఖాముఖి పోటీల ద్వారా ఎంపికలు నిర్వహించబడతాయనీ వివరాలు వెల్లడించారు. పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థుల మెరిట్ ఆధారంగా తుది సెలక్షన్ లిస్ట్ ప్రకటిస్తారు.కోర్స్ లు ఇతర వివరాల కోసం కళాశాల కార్యాలయంలో/ 8184813121 , 7995010687 నంబర్ల కు సంప్రదించవచ్చని చెప్పారు.

# సమానత్వం, న్యాయం, ధర్మం చాటిన బసవేశ్వరుడు జయంతి



**ప్రజాపక్షం/యాదాద్రి** : అసమానతలకు వ్యతిరేకంగా పోరాడి సమానత్వం, న్యాయం, ధర్మం వంటి విలువలను ప్రచారం చేసిన మహనీయుడు అని ఆయన ఆలోచనలు నేటి సమాజానికి మార్గదర్శకమని రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకారెడ్డి అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మహాత్మా శ్రీ బసవేశ్వర జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకారెడ్డి హాజరై, జ్యోతి ప్రజ్వలన గావించి, బసవేశ్వరుడి చిత్రపటానికి పూల మాల వేసి, ఘనంగా నివాళులర్పించారు. అధికారులు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు, కార్యదర్శులు, అధ్యక్షులు, తదితరులు ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి సాహితీ, గౌడ కమ్యూనిటీ సభ్యులు, ఇతర కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ వేంకటేశ్వర స్వామి నిత్య కల్యాణోత్సవం



**ప్రజాపక్షం/భువనగిరి** : సుప్రభాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు, ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువుతీరినట్టి గోపృష్ట దర్శనాన్ని చేయించారు. శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారుబావి నుండి తీసుకు వచ్చారు. శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి వేయి నామాల శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో లోక కళ్యాణం కోసం అర్చక స్వాములు శ్రీ సుదర్శన నారసింహ హవనంను నిర్వహించారు. విశ్వేశ్వరుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి మరియు సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి అర్చక స్వాములు స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా ఈరోజు సుమారు 3000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు.

# సిరిపురం గ్రామ లింకురోడ్లను బిటిరోడ్లుగా మార్చాలి

**ప్రజాపక్షం/రామన్నపేట** : సిరిపురం గ్రామం నుండి ఇతర గ్రామాలకు వెళ్లే అంతర్గత పంచాయతి రాజ్ రోడ్లను బిటి రోడ్డుగా మార్చి ప్రజల సమస్య పరిష్కరించాలని సిపిఎం జిల్లా కమిటి సభ్యుడు బల్గురి అంజయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం పోరు యాత్రలో భాగంగా గ్రామ సిపిఎం నాయకులతో కలసి వెలిమినేడు, పెద్దకాపర్తి, తుమ్మలగూడెం రోడ్లను పరిశీలించి అనంతరం మాట్లాడుతూ ప్రధాన రహదారులైన రోడ్లు గుంతల మాయంగామారి ప్రయాణాలు ఇబ్బందిగా మరాయని దశాబ్దాల కాలంగా ప్రజలు కోరుతున్న ప్రభుత్వాలు స్పందించడం లేదని వాయారు. ఈ కార్యక్రమంలో సిపిఎం శాఖ కార్యదర్శి అంబటి మల్లారెడ్డి, మాజీ ఎంపీటీసీలు బడుగు రమేష్, రాపోలు ప్రభాకర్, కూనూరు వెంకటేశం, వార్డు సభ్యులు మొటె స్వామి పాల్గొన్నారు.



# జనగణన ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్లకు శిక్షణ

**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జనగణన 2027కు సంబంధించి నేరేడుచర్ల రూరల్‌లోని ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్లకు పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మూడు రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సోమవారం రెండోరోజు శిక్షణ కార్యక్రమంలో సలహాలు, సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సురిగి సైదులు, ట్రైనర్లు సైదులు, సత్యనారాయణ, ఎంపిఎస్‌వో సురేందర్‌రెడ్డి పాల్గొన్నారు.





# మన ఊరు బడిని.. మనమే కాపాడుకోవాలి

**ప్రజాపక్షం/రామన్నపేట** : మునిపంపుల గ్రామంలో ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, అఖిల పక్షాల ఆద్వర్యంలో సోమవారం ముందస్తు బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా 'మన ఊరు వెలగాలంటే.. ఊళ్ళో బడిని వెలిగించాలి', 'మన ఊరి బడిలోనే మన పిల్లలను చేర్పించాలి', మన బడిని మనమే కాపాడుకోవాలని 'ఊళ్ళోని ప్రభుత్వ బడిని కాపాడుకుంటేనే మన ఊరు బాగుపడుతుంది'' అని మునిపంపుల సర్పంచ్ బొడ్డుపల్లి వెంకటేశం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దొడ్డి స్వామి అన్నారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద 'మన ఊరు మన బడి మన బాధ్యత' అనే కరపత్రాన్ని ఆవిష్కరించి ముందస్తు బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ తాళ్ళ క్రాంతి, వార్డు మెంబర్లు యదాసు లక్ష్మణ్, మేకల జలందర్, కట్టా అరుణ్కుమార్, గ్రామ అఖిల పక్ష నాయకులు మన్నె పద్మారెడ్డి, కట్టా యాదయ్య, గాదె పారిజాత, తాల్లపల్లి జితేందర్, ఏలూరి రవి, తొలిపునూరి చంద్రశేఖర్, ఏపిపిసి చైర్మెన్ బత్తిని వెంకటమ్మ పాల్గొన్నారు.

# నిశ్చితార్థ వేడుక

**ప్రజాపక్షం/రామన్నపేట** : యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని కమ్మగూడెం ఆర్‌బిఆర్ ఫంక్షన్ హాల్‌లో ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన నక్క దశరథ కమలమ్మ కుమారుడి నిశ్చితార్థం కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గర్దాస్ విక్రమ్ పాల్గొని కాబోయే వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలోఉపసర్పంచ్ నల్ల జయసుధ స్వామి, సింగణబోయిన జంగయ్య, మంటి లింగ స్వామి, రవ్వ నర్సింహా, ఎర్రబోయిన స్వామి, నీరుడు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ వసతిగృహన్ని పరిశీలన



**ప్రజాపక్షం/గరిడేపల్లి:** మండలంలోని గడ్డిపల్లిలో ఉన్న బాలల ప్రభుత్వ సాంఘిక సంక్షేమ వసతి గృహన్ని సోమవారం మండల విద్యాధికారి పానుగోతు చత్రునాయక్ పరిశీలించారు. ప్రజా పాలన, ప్రగతి ప్రణాళికలో భాగంగా వసతిగృహంలోని విద్యార్ధులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. వసతి గృహంలోని మౌళిక సదుపాయాలను, హైజీన్, కిచెన్ రూమ్, టాయిలెట్స్, విద్యార్ధుల హాజరును, సిబ్బంది హజరు రిజిస్టర్‌ను పరిశీలించారు. హాస్టల్ వార్డెన్ వర ప్రసాద్, సిఆర్‌పి రాతికింది రామకృష్ణ పాల్గొన్నారు.

# పోషణ్ పక్వాడ

**ప్రజాపక్షం/గరిడేపల్లి:** మండల పరిధిలోని పోనుగోడు గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రం 3లో ప్రీ స్కూల్ పట్టభద్రుల దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్ మాట్లాడుతూ తల్లి దండ్రుల భాగస్వామ్యం పిల్లల విద్యలో వారి పాత్ర అలాగే సమతూల్య పోషకహారం ప్రామఖ్యతపై అవగాహన కల్పించారు. అంగన్‌వాడీ సిబ్బంది పిల్లల ఆరోగ్యం, పోషణ, ప్రారంభ విద్యపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని అన్నారు.



# వ్యాసరచన పోటీలు

**ప్రజాపక్షం/రామన్నపేట** : అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా స్థానిక పట్టణ కేంద్రంలోని డాన్ బోస్కో పాఠశాలలో విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ముందుగా అగ్ని ప్రమాదాల నివారణకై తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఫైర్ ఆఫీసర్ బి.మధుసూదన్ రెడ్డి విద్యార్థులకు వివరించారు. అకస్మాత్తుగా అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు వాటిని ఎలా నియంత్రించాలి, ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, ముఖ్యంగా వేసవికాలంలో ఎక్కువగా అగ్నిప్రమాదాలు జరుగుతుంటాయి దానిపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక అధికారి స్టేషన్ ఫైర్ ఆఫీసర్ బి.మధుసూదన్ రెడ్డి,లీడింగ్ ఫైర్ ఫైటర్ డి.రామ నర్సయ్య, అగ్నిమాపక సిబ్బంది మీర్జా షఫీ భేగ్, మహేశ్వరం పాండు, దావునూరి గోపాల్ పాల్గొన్నారు.

# రైతులకు పర్మిషన్ ఇవ్వాలి



**ప్రజాపక్షం/అడ్డగూడూరు** : రైతులకు అనుమతులు ఇవ్వకుండా ఇటుక బట్టిలకు పర్మిషన్ ఏలా ఇస్తారని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి ఆరోపించారు. సోమవారం అడ్డగూడూరు మండల కేంద్రంలో ప్రెస్ మీట్‌లో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే మందుల సామేలు ఎన్నికల ప్రచారంలో ఇసుకను తీయనీయను అని గెలిచిన తర్వాత వంగమర్తి మూసీవాగు నండి పది లారీలకు అనుమతులు పొంది రోజుకు వందలాది లారీలో అక్రమంగా ఇసుక తరలిపోతుంది. ఎమ్మెల్యే స్వగ్రామమైన ధర్మారం చెరువులో నల్లమట్టి ఇటుకబట్టిలకు అనుమతులకు మించి తోడేస్తున్నారు. ఎమ్మెల్యే ఏమిచేస్తున్నట్టు అని ప్రశ్నించారు. తక్షణమే అనుమతులు రద్దచేసి మట్టి తరలింపు బట్టీలకు ఆపి రైతులు పొలాల్లో పోసుకునేందుకు అనుమతులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండలపార్టి అధ్యక్షులు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, మాజీమార్కెట్ కమిటీ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్రనాద్, మాజీ పిఏసిఎస్ చైర్మన్ పొన్నాల వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ నాయకులు పూలపెల్లి జనార్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

# రైతు సంఘం జిల్లా కమిటి సభ్యుడిగా శ్రీనివాసరావు

**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** రైతు సంఘం జిల్లా కమిటి సభ్యుడిగా పాతూరి శ్రీనివాసరావు రెండోసారి ఎన్నికైనట్లు తెలిపారు. ఆదివారం ఆత్మకూర్ ఎస్ మండలం నెమ్మికల్ గ్రామంలో జరిగిన రైతు సంఘం జిల్లా మూడో మహాసభలో తనను ఎన్నుకున్నట్లు తెలిపారు. నేరేడుచర్ల మండలంలోని రైతాంగ సమస్యలపై నిరంతరం పోరాడతామన్నారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని, రాబోయే వానాకాలం సీజన్‌లో రైతులకు కావాల్సిన విత్తనాలు, ఎరువులు సకాలంలో అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని కోరారు. రాబోయే కాలంలో రైతులను సమీకరించి రైతు సమస్యలపై రైతు సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని అన్నారు

# ప్రభుత్వ బడులే ముద్దు

**ప్రజాపక్షం/మోటకొండూర్** : ప్రభుత్వ బడులే ముద్దు ప్రైవేట్ పాఠశాలలు వద్దు అని, ప్రభుత్వ పాఠశాలలో మంచి బోధన ఉంటుందని తేర్యాల సర్పంచ్ మంత్రి లత స్వామి అన్నారు. సోమవారం మండలంలోని తేర్యాలలో గత సంవత్సరం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల మూతపడగా ఈ విద్యా సంవత్సరంలోనైనా పాఠశాలను పునః ప్రారంభించాలని వినూత్న రీతిలో ప్రోత్సహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సామ భూపాల్ రెడ్డి, మరాటి మల్లయ్య, వార్డు మెంబర్లు చామల సక్కుబాయి, బుంగపట్ల శ్రీను, రమేష్, మహిళలు గంగుల అరుణ, లావణ్య పాల్గొన్నారు.



## కో-ఆప్షన్‌కు నామినేషన్లు ప్రారంభం

**ప్రజాపక్షం/చిట్యాల:** నల్లగొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటీకి కోఆప్షన్ సభ్యుల ఎన్నిక కోసం నామినేషన్ ప్రక్రియ ప్రారంభమయ్యింది. సోమవారం రోజున కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు, మాజీ వార్డు సభ్యులు పాటి మాధవరెడ్డి కో ఆప్షన్ పదవి కోసం నామినేషన్ దాఖలు చేశారు. గత పాలక వర్గంలో కూడా మాధవరెడ్డి కో ఆప్షన్ సభ్యుడిగా కొనసాగారు. 22వ తేది నామినేషన్‌లకు చివరి రోజు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పందిరి గీత, కౌన్సిలర్లు ఏర్పుల పరమేష్, జెరిపోతుల సత్యనారాయణ, కోనేటి ఎల్లయ్య, కాంగ్రెస్ నాయకులు వనమా వెంకటేశ్వర్లు, గుండెబోయిన సైదులు, రంగా వెంకటేశ్వర్లు, మేడిశెట్టి ఉమాశంకర్, బూరుగు కృష్ణయ్య, రెముడాల మధు, సిలివేరు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మెటీరియల్స్ అందజేత



**ప్రజాపక్షం/చందంపేట;** నల్గొండ జిల్లా చందంపేట మండలం హైదరాబాద్‌లోని ఆర్మీ ఫిజికల్ ట్రైనింగ్ అకాడమీ తెలుగు రాష్ట్రాల్లో వివిధ ప్రాంతాలకు చెందిన 100 మంది ఎస్ఐ, కానిస్టేబుల్ ఉద్యోగాలకు శిక్షణ తీసుకుంటున్న విద్యార్థులకు సోమవారం పిసిసి సభ్యులు జాలే నర్సింహారెడ్డి, తిలక్‌రెడ్డిలు స్టడీ మెటిరియల్స్‌ను అందజేయడం జరిగింది. ఈసందర్భంగా నందు ఆర్మీ డైరెక్టర్ నందు మాట్లాడుతూ విద్యార్థులకు స్టడి మెటిరియల్స్‌ను అందించిన జాలే నర్సింహారెడ్డి, తిలక్‌రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## బుచ్చలయ్య మృతి బాధాకరం



**ప్రజాపక్షం/డిండి;** సిపిఐ సీనియర్ శాఖ సభ్యులు పట్ల బుచ్చలయ్య మృతి బాధారకం అని సిపిఐ డిండి మండల కార్యదర్శి శ్రీరామదాసు కనకాచారి అన్నారు. సోమవారం బుచ్చలయ్యస్వగ్రామం కే. గౌరారం లో బుచ్చలయ్య పార్థివ దేహంపై ఎర్ర జెండాను ఉంచి పూలమాల వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మైనోద్దిన్, సిపిఐ మండల సహాయ కార్యదర్శి శైలేష్, సర్పంచ్ లక్ష్మయ్య, శాఖ కార్యదర్శి రాములు, ప్రజా పక్షం జర్నలిస్టు దర్శనం విష్ణు, సిపిఐ ,కాంగ్రెస్ కార్యకర్తలు మారయ్య, నర్సింగ్, లాలయ్య ఉన్నారు.

## ఆర్థిక సాయం

**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం పాచిల్ల గ్రామానికి చెందిన పందుల సోమక్క ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో విషయం తెలుసుకున్న మబ్బు అబ్బాస్ ఫౌండేషన్ చైర్మన్ మబ్బు మహేష్ బాబు సోమవారం సోమక్క కుటుంబానికి రూ. 5వేల ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. ఉప సర్పంచ్ పందుల రమేష్, దేవా, పరుశరాములు, మదన్మోహన్ పాల్గొన్నారు.

# మునుగోడులో సైబర్ పంజా

**రెండు రోజుల్లో రూ.7 లక్షలు మాయం**

**ప్రజాపక్షం/మునుగోడు** :సైబర్ క్రైమ్ నేరాలు రోజు రోజుకూ కొత్త రూపాల్లో ప్రజలను భయాందోళనలకు గురిచేస్తున్నాయి.చిన్న ఓటీపీ, అనుమానాస్పద లింక్ లేదా ఫేక్ మెసేజ్ ద్వారా అమాయకులను వలలో వేసుకుని లక్షల రూపాయలను కాజేస్తున్న ఘటనలు పెరుగుతున్నాయి. తాజాగా మునుగోడు మండలంలో సైబర్ నేరగాళ్ల వలలో ఇద్దరు వ్యక్తులు చిక్కుకుని మొత్తం రూ.7లక్షలు కోల్పోయిన ఘటన కలకలం రేపింది. మండల పరిధిలోని ఓ గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తుల బ్యాంక్ ఖాతాల నుంచి కేవలం రెండు రోజుల వ్యవధిలోనే భారీ మొత్తంలో నగదు మాయమైనట్లు తెలిసింది. ఒకరి ఖాతా నుంచి రూ.4 లక్షలు, మరొకరి ఖాతా నుంచి రూ.3 లక్షలు సైబర్ నేరగాళ్లు అక్రమంగా బదిలీ చేసినట్లు సమాచారం.బాధితులు తెలిపిన వివరాల ప్రకారం, తమకు తెలియకుండానే మొబైల్ ఫోన్లను ఎక్కడి నుంచో నియంత్రిస్తూ కేవలం కొన్ని నిమిషాల్లోనే బ్యాంక్ ఖాతాల్లోని డబ్బులు మాయమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే బ్యాంకు అధికారులను సంప్రదించగా,ఆనగదు ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని ఒక ఎస్ బ్యాంక్ ఖాతాకు బదిలీ అయినట్లు గుర్తించినట్టు తెలిపారు.ఈ ఘటనపై రూ.4 లక్షలు కోల్పోయిన వ్యక్తి సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేయగా, మరో బాధితుడు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు సమాచారం. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిసింది. ఎట్టి పరిస్థితుల్లోనూ ఓటీపీలు,బ్యాంక్ వివరాలు,ఏటీఎం పిన్ వంటి వ్యక్తిగత సమాచారం ఇతరులతో పంచుకోవద్దని,అనుమానం వచ్చిన వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ లేదా సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని మునుగోడు పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు.

# మహిళా, డిలిమిటేషన్ బిల్లులు అంతా నాటకం




**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** కేంద్ర ప్రభుత్వం ఇటీవల పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన మహిళా రిజర్వేషన్, డిలిమిటేషన్ బిల్లులు అంతా బీజేపీ నాటకమని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని సీఐటీయూ భవనంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు వత్తాసు పలుకుతూ వారి ప్రయోజనాల కోసం పనిచేస్తుందని విమర్శించారు. అమెరికా, ఇరాన్‌ల మధ్య జరుగుతున్న యుద్ధం గురించి ప్రధాని మోడి మాట వరుసకైన ఖండించలేదన్నారు. సీఎంరేవంత్‌రెడ్డి తన స్థాయిని మించి విమర్శలు చేస్తున్నారని, కేరళ ప్రభుత్వంపై చేసిన విమర్శలు సమర్థనీయమైనవి కావన్నారు. రాష్ట్రంలో పోలీస్ పాలన జరుగుతుందన్నారు. రానున్న కాలంలో కార్మికవర్గ ఉద్యమాలు ఉధృతం చేస్తామన్నారు. మే1న కార్మిక వర్గ పండుగను విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధక్షుడు తుమ్మల వీరారెడ్డి, సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మల్లేష్, మల్లు గౌతంరెడ్డి, మంగారెడ్డి, రవినాయక్, బావండ్ల పాండు, పరుశురాములు, సీతారాములు, మసూద్, వరలక్ష్మీ, అరుణ తదితరులు పాల్గొన్నారు.

# బసవేశ్వరుడి బోధనలు నేటి సమాజానికి మార్గదర్శకం



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** బసవేశ్వరున్ని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్లాలని జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) వై.ఆశోక్ రెడ్డి అన్నారు.సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన 893వ బసవేశ్వరుడి జయంతి కార్యక్రమంలో స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి పాల్గొని బసవేశ్వరుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.బసవేశ్వరుడు సమాజంలో సమానత్వం,న్యాయం,నీతి కోసం చేసిన సేవలు అపారమని,ఆయన బోధనలు నేటి సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తాయని చెప్పారు. ప్రతి ఒక్కరూ ఆయన ఆలోచనలను అనుసరించి సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ జిల్లా అధికారి సంజీవయ్య,ఏవో మోతిలాల్,జిల్లా వీర శైవ లింగాయత్,లింగ బలిజ సంఘం జిల్లా అధ్యక్షుడు పొగాకు నాగరాజు వరప్రసాద్,కోటి ధరమ్,శెట్టి పరమేష్. కోయిలకొండ అరుణ,లింగప్ప, వినయ్ కుమార్, నాగరాజు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్** : ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ జిల్లా అధికారులను ఆదేశించారు.ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం అయన కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.అనంతరం జిల్లా అధికారులతో వివిధ అంశాలపై ఆయన సమీక్షిస్తూ ప్రజావాణి ద్వారా స్వీకరించిన ఫిర్యాదులు పెండింగ్లో ఉంచవద్దని, ఫిర్యాదుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలన్నారు.ఈనెల 28న రాష్ట్ర సమాచార హక్కు కమిషనర్లు జిల్లా కేంద్రానికి రానున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు.ఉదయం 10 గంటల చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించనున్నార తెలిపారు. సోమవారం నాటి ప్రజావాణి 104 ఫిర్యాదులు రాగా, రెవిన్యూశాఖకు 70,తక్కిన శాఖలకు 34 వచ్చాయి.మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై .అశోక్ రెడ్డి,చండూరు ఆర్‌డిఓ శ్రీదేవి,దేవరకొండ ఆర్‌డిఓ రమణారెడ్డి హాజరయ్యారు.



## రోడ్లపై వడ్లను ఆరబెట్టడంతో ప్రమాదాలు



**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల పరిధిలోని అనంతారం, సుద్దాల, బ్రహ్మణపల్లి, రామారం గ్రామాలలోని రైతులు పండించిన వడ్లను రోడ్లపై ఆరబెట్టి ఇరువైపులా రాళ్లలను ఉంచి వాటిని తొలగించకుండా వదిలివేయడంతో రాత్రి సమయాల్లో వాహనదారులకు రాళ్లు కనిపించకపోవడంతో రాళ్లకు తగిలి ప్రమాదాలకు గురవుతున్నారు. ఆదివారం రాత్రి రోడ్డుపై ఉన్న రాళ్లు తగిలి ద్విచక్ర వాహనంపై వెలుతున్న వ్యక్తి తీవ్రగాయాలు కావడం జరిగిందని, ప్రభుత్వం స్పందించి రైతులు వడ్లను రోడ్లపై ఆరబెట్టకుండా చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు. ఈసందర్భంగా స్థానిక ఎస్ఐ తేజం రెడ్డి మాట్లాడుతూ రైతులు రోడ్లపై వడ్లను ఆరబెట్టవద్దని ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద మాత్రమే ధాన్యాన్ని ఆరబెట్టుకోవాలని సూచించారు.

## లింగంగౌడ్ జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ జన్మదిన వేడుకలను సంఘం నాయకులు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ జేఏసీ పట్టణ కన్వీనర్ బంటు వెంకటేశ్వర్లు స్థానిక ఏరియా ఆసుపత్రిలోని రోగులకు పండ్లు, బ్రెడ్‌లు పంపిణి చేసి మాట్లాడారు. గత రెండు దశాబ్ధాలుగా బీసీల కోసం, బడుగు, బలహీనవర్గాల కోసం నిరంతరం పోరాడుతున్న బీసీ ఉద్యమ నేత జాజుల లింగంగౌడ్ అన్నారు. కార్యక్రమంలో యర్రబెల్లి దుర్గయ్య, దొనేటి శేఖర్, కుమ్మరికుంట్ల సుధాకర్, భూపతి నరేష్‌గౌడ్, సత్యప్రకాశ్‌నాయుడు, సైదులు, శ్రీనివాస్ యాదవ్, నరేష్, అశోక్, కృష్ణబాబు, బంటు సైదులు, శ్రీనివాస్‌యాదవ్, నరేష్, అశోక్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## దళారులను నమ్మొద్దు



**ప్రజాపక్షం/హాలియా:** రాష్ట్ర ప్రభుత్వం ధాన్యానికి అందిస్తున్న మద్దతు ధర రైతులు పొందడం కోసమే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు,కౌన్సిలర్ కుందూరు వెంకటరెడ్డి అన్నారు.సోమవారం అనుముల మండలంలోని రామడుగులో సన్నరకం దాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు.ఈసందర్భంగా కుందూరు వెంకటరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సన్న రకం ధాన్యాన్ని కొనుగోలు చేసి మద్దతు ధర ఇవ్వడంతో పాటు బోనస్ కూడా ఇస్తుందని తెలిపారు. దళారులను నమ్మి ధాన్యాన్ని విక్రయించవద్దని రైతులకు సూచించారు.ఈకార్యక్రమంలో సీఈవో రావుల సత్యం, ఏఈఓ భవాని తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభం




**ప్రజాపక్షం/నాంపల్లి** : మండలంలోని టిపి గౌరారం గ్రామంలో సోమవారం చలివేంద్రాన్ని ప్రారంభించిన స్థానిక సర్పంచ్ ప్రసన్న కృష్ణారెడ్డి ఉప సర్పంచ్ గిరిలు ప్రారంబించారు.అనంతరం వారు మాట్లాడుతూ మట్టి కుండలో విలువ ఉంచిన నీరు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని అన్నారు. సహజ సిద్ధంగా చల్లబడిన ఈ నీరు అలసటను త్వరగా తగ్గిస్తుంది.ఎండలు ముదురుతున్న వేళ మానవత్వంతో ఏర్పాటు చేసే వి చలివేంద్రాలు ఎందరో పేద ప్రజల ప్రాణాలను కాపాడుతున్నాయని అన్నారు.

## మళ్ళీ కెసిఆర్ సిఎం కావడం ఖాయం...

**ప్రజాపక్షం/డిండి;** మళ్ళీ కేసీఆర్ ముఖ్యమంత్రి కావడాన్ని, బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు కావడాన్ని ఏ శక్తి ఆపలేదని ప్రజలు ఇప్పటికే డిసైడ్ అయ్యారని బిఆర్ఎస్ వడ్డెరగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు ఓర్సు ముత్యాలు అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నేరవేర్చడంలో పూర్తిగా విఫలమైందన్నారు. జగిత్యాల సభ సాక్షిగా సిఎం రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజా వ్యతిరేకత ఎంత ఉందో స్పష్టంగా కనిపిస్తుందని రాబోవు ఎన్నికల్లో బిఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయం అని ఆయన అన్నారు.

## గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలి



**ప్రజాపక్షం/నకిరేకల్ :** ఉపాధి కూలీల శ్రమను దోపిడీ చేస్తున్న విబిజి రాంజీ బిల్లు రద్దు చేసి గతంలో ఉన్న గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని వ్యకాస జిల్లా అధ్యక్షుడు బొజ్జ చిన్న వెంకులు డిమాండ్ చేశారు.సోమవారం మండలంలోని నోముల గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించి మాట్లాడారు. రాంజీ చట్టాన్ని రద్దు చేసే వరకు కార్మికులంతా కలిసి ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలోజిల్లా సహాయ కార్యదర్శి లూర్దు మారయ్య, మాజీ ఎంపీపీ వెంకటయ్య,వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి నరసింహ పాల్గొన్నారు.

## గ్రాడ్యుయేషన్ డే




**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పట్టణంలోని రెడ్డికాలనీ, హనుమాన్‌పేట అంగన్‌వాడి కేంద్రాల్లో పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా అంగన్‌వాడి కేంద్రాల్లో ప్రీస్కూల్ సంసిద్ధత గ్రాడ్యుయేషన్ డేను నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ కె.నాగమణి మాట్లాడుతూ అంగన్‌వాడి కేంద్రాల్లో పిల్లలకు ఆటపాటల ద్వారా విద్యాబోధన చేసి ప్రాథమిక పాఠశాలకు వెళ్లడానికి సిద్ధంగా ఉండేలా చూస్తామన్నారు. అనంతరం చిన్నారులకు ప్రోగ్రెస్ కార్డులు అందించారు. అంగన్‌వాడి టీచర్లు సంధ్య, రమాదేవి, హెల్పర్ శాంత, గర్భిణీలు, బాలింతలు, తల్లిదండ్రులు, చిన్నారులు పాల్గొన్నారు.

## మధ్యవర్తులను నమ్మొద్దు

**ప్రజాపక్షం/నాంపల్లి :** రైతులు తమ ధాన్యాన్ని పొలంలోనే బాగా ఆరబెట్టుకుని,తాలు లేకుండా కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని కాంగ్రెస్ జిల్లా నాయకులు తుమ్మలపల్లి విష్ణువర్ధన్ రెడ్డి సూచించారు.మండలంలోని సుంకిశాల గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సుంకిశాల సర్పంచ్ కలకొండ దుర్గయ్య,ముష్టిపల్లి సర్పంచ్,ఏఈఓ పాల్గొన్నారు.



## తాగునీటి సరఫరాపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలి



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా వేసవి కాలంలో నిరంతరాయ తాగునీటి సరఫరా అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కమిషనర్ బి.శరత్ చంద్ర మున్సిపల్ అధికారులకు ఆదేశించారు.సోమవారం పట్టణ పరిధిలోని పానగల్ పంప్ హౌస్ వద్ద నీటి సరఫరా సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ అధికారులు, సిబ్బందికి పలు కీలక సూచనలు జారీ చేసి మాట్లాడుతూ ముఖ్యంగా ప్రజలకు నిర్ణీత సమయానికి తాగునీటి సరఫరా అందించాలనీ, ఎక్కడైనా లీకేజీలు తలెత్తిన వెంటనే స్పందించి తక్షణమే మరమ్మతులు చేపట్టాలనీ సూచించారు.అదేవిధంగా నీటి ట్యాంకులు,పంప్ హౌస్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలనీ, నీటి సరఫరా వ్యవస్థను ఎల్లప్పుడూ సక్రమంగా నిర్వహించాలనీ ఆదేశించారు.ఈ సమావేశంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి. రాములు,డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి.అశోక్,అసిస్టెంట్ ఇంజనీర్ దిలీప్,వాటర్ సప్లై ఫిట్టర్లు,ఆపరేటర్లు పాల్గొన్నారు.

## చరిత్ర సంస్కృతి ఆధ్యాత్మికతకు చిరునామా నాగార్జునసాగర్



**ప్రజాపక్షం/నందికొండ:** కేంద్ర ప్రభుత్వంలో కొత్తగా నియమితులైన అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ల బృందం భారత్ దర్శన్ కార్యక్రమంలో భాగంగా నాగార్జునసాగర్‌ను సందర్శించింది.ఈబృందం మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో శిక్షణ పొందుతూ,కోఆర్డినేటర్ కవిత ఆధ్వర్యంలో పర్యటించింది.వారు ముందుగా నాగార్జునకొండ మ్యూజియంను సందర్శించి అక్కడి బౌద్ధ చారిత్రక సంపదను పరిశీలించారు.అనంతరం నాగార్జునసాగర్ డ్యామ్ నిర్మాణ విశిష్టతలు,ప్రాముఖ్యత గురించి తెలుసుకున్నారు.తర్వాత బుద్ధవనంలోని బుద్ధ చరిత వనం, ధ్యాన వనం,స్తూప వనాలను సందర్శించి ఆధ్యాత్మిక వాతావరణాన్ని ఆస్వాదించారు.అక్కడ ప్రదర్శించిన లఘు చిత్రంతో బుద్ధవనం విశేషాలను అవగాహన చేసుకున్నారు.చివరగా మహాస్థూపంలోని ధ్యాన మందిరంలో ధ్యానం నిర్వహించారు.ఈపర్యటనలో టూరిజం గైడ్ సత్యనారాయణ నాగార్జునసాగర్,నాగార్జునకొండ,బుద్ధవనం ప్రాంతాల చారిత్రక ప్రాముఖ్యతను వివరించగా,రెవిన్యూ ప్రోగ్రామ్ అధికారులు కూడా బృందానికి తోడుగా ఉన్నారు. రెవిన్యూ ప్రోటోకాల్ ఆఫీసర్ దండ శ్రీనివాస్ రెడ్డి,ప్రోగ్రామ్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు.

## అక్రమ సంపాదనకై ప్రభుత్వ ఖజానాకు గండి..




**ప్రజాపక్షం/డిండి;** నల్గొండ జిల్లా డిండి మండలంలో ఇసుక అక్రమ రవాణా ఏదేచ్ఛగా సాగుతుంది చీకటైతే చాలు అక్రమార్కులు ఇసుక రూపంలో నిద్ర లేచి రాత్రంతా ట్రాక్టర్లతో ఇసుకను తరలించి సొమ్ము చేసుకుంటూ ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్నారు. ప్రభుత్వ నిబంధనలతో మాకేం పని మేం చేసుకుంటామని రాత్రి వేళల్లో ఇసుక తరలించేవారంతా తమ ట్రాక్టర్లతో ఇసుకను మండలంలోని ఆయా గ్రామాలకు తరలిస్తున్నారు. ట్రాక్టర్ యాజమానులే ముందస్తు సమాచారం కోసం రోడ్లపై కాపు కాస్తూ ఇసుకను చాకచక్యంగా తరలిస్తున్నారు. మండలంలోని గోనబోయినపల్లి దుందుబి వాగు నుండి అక్రమంగా ఇసుకను ఏదేచ్ఛగా తరలిస్తున్నారు. ఆదివారం ఎలాంటి అనుమతులు లేకుండా రాత్రి సమయంలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను డిండి పోలీసులు నమ్మదగిన సమాచారం మేరకు పట్టుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించి ట్రాక్టర్‌ను సీజ్ చేసి యాజమానిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ బాలకృష్ణ తెలిపారు.

**అక్రమంగా ఇసుక తరలిస్తే చర్యలు...**ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా దుందుబి వాగు నుండి గోనబోయినపల్లి, ప్రతాప్‌నగర్ గ్రామాలకు చెందిన వారు అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అక్రమంగా ఇసుక తరలిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని ఎస్ఐ బాలకృష్ణ సోమవారం తెలిపారు.

## కెసిఆర్, కెటిఆర్ ఆశీస్సులు పొందిన చిరుమర్తి



**ప్రజాపక్షం/నకిరేకల్ :** మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య తన జన్మదినం సందర్భంగా సోమవారం బిఆర్ఎస్ అగ్రనేతలను కలిసి ఆశీస్సులు పొందారు.ఎర్రవెల్లి వ్యవసాయ క్షేత్రంలో పార్టీ అధినేత కేసీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పాదాభివందనం చేయగా ఆయన దీవించి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం హైదరాబాద్‌లో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను కలిసి బొకే స్వీకరించి శుభాకాంక్షలు అందుకున్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అభివృద్ధి,పార్టీ బలోపేతంపై స్వల్పంగా చర్చించినట్లు తెలిసింది.

## పోషణ పక్వాడ

**ప్రజాపక్షం/తిప్పర్తి :** పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా శనివారం మండల కేంద్రంలోని రైతు వేదికలో అంగన్వాడి టీచర్లతో సిడిపిఓ నిర్మల,తిప్పర్తి సర్పంచ్ బద్దం రజిత సుధీర్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.అంగన్వాడి టీచర్లు చిరుధాన్యాలతో తయారుచేసిన వివిధ వంటకాలు.పదార్థాలు తయారు చేసుకొని వచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దేవకమ్మ.సూపర్వైజర్ పార్వతి,ప్రణతి,డాక్టర్ నవనీత,శైలజ అంగన్వాడీ టీచర్స్ మమత పాల్గొన్నారు.






## గ్రామ కమిటీల పాత్ర కీలకం

**ప్రజాపక్షం/నకిరేకల్ :** బాలల హక్కుల పరిరక్షణలో గ్రామస్థాయి కమిటీల పాత్ర కీలకమని ఐసిడిఎస్ సూపర్వైజర్ భవాని పేర్కొన్నారు. సోమవారం మండలంలోని నెల్లిబండ,గొల్లగూడెం, చందంపల్లి గ్రామాలలో బాలల చట్టాలపై అవగాహన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు.బాల్యవివాహాల వల్ల బాలికలకు భవిష్యత్తులో తీవ్ర ఆరోగ్య సమస్యలు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు.ఇంటిలో చిరుధాన్యాలతో తయారుచేసిన పౌష్టికాహారాన్ని మాత్రమే పిల్లలకు ఇవ్వాలన్నారు. ఈకార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు మాచర్ల చంద్రకళ, సిహెచ్ లక్ష్మి,ఆడెపు రాఘవులు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే నవీన్ రెడ్డి,ఎన్‌జిఓ ఝాన్సీ,అంగన్వాడి టీచర్లు రమణశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## డ్రాయింగ్,నృత్యం,పెయింటింగ్‌లో శిక్షణ



**ప్రజాపక్షం/నందికొండ:** తెలంగాణ విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లా బాల భవన్, హిల్ కాలనీ,నాగార్జునసాగర్‌లో ప్రత్యేక వేసవి శిక్షణ శిబిరం ఈ నెల 27 నుంచి జూన్ 5 వరకు నిర్వహించనున్నట్లు జిల్లా విద్య శాఖ అధికారులు తెలిపారు.బాలలలో సృజనాత్మక ప్రతిభ, వ్యక్తిత్వ వికాసం, కళాత్మక నైపుణ్యాల పెంపును లక్ష్యంగా పెట్టుకుని ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.శిబిరంలో భాగంగా డ్రాయింగ్, పెయింటింగ్,నృత్యం వంటి విభాగాల్లో నిపుణుల ద్వారా శిక్షణ అందించనున్నారు.ప్రతిరోజూ ఉదయం 8 నుంచి 11గంటల వరకు తరగతులు జరుగుతాయని పేర్కొన్నారు.ఆసక్తి గల విద్యార్థులు తల్లిదండ్రుల అనుమతితో హాజరుకావాలని, వివరాలకు 9490627210, 9440245905 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

## ప్రమాదకరంగా మేళ్లచెరువు మూలమలుపులు

**ప్రజాపక్షం/మేళ్లచెరువు:** మేళ్లచెరువు నుంచి చౌటపల్లి వెళ్లే దారిలో మేళ్లచెరువు ముత్యాలమ్మ గుడి వద్ద ఉన్న మూలమలుపు అత్యంత ప్రమాదకరంగా ఉన్నదని సామాజిక కార్యకర్త లక్ష్మయ్య అన్నారు. ఈ మలుపు వద్ద గతంలో ఎన్నో ప్రమాదాలు జరిగాయని, గతంలో కొంతమంది వ్యక్తులు చనిపోయిన ఘటనలు కూడా ఉన్నాయని తెలిపారు. ఇక్కడ ఎటువంటి హెచ్చరికబోర్డులు, సూచికలు లేకపోవడంతో వాహనదారులు రాకపోకలకు తీవ్ర అవస్థలు పడుతున్నారని, సూచిక బోర్డులు లేకపోవడం వల్ల ఈ ప్రమాదాలు దారి తీసే అవకాశం ఉందని, కనీసం స్పీడ్ బ్రేకర్లు కూడా లేకపోవడం చాల దారుణమని అన్నారు. మితిమీరిన వేగంతో అత్యంత ప్రమాదకరంగా వెళ్తున్నాయని, సంబంధిత అధికారులు జోక్యం చేసుకుని తగు చర్యలు తీసుకోవాలని కోరారు.





## గురుకుల పాఠశాల తనిఖీ

ప్రజాపక్షం/పెన్‌పహాడ్ : మండలంలోని సింగారెడ్డిపాలెం మహాత్మా జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలను సోమవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి జానయ్య ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణాన్ని పరిశీలించిన ఆయన, విద్యార్థినులకు అందిస్తున్న ఆహార నాణ్యతను స్వయంగా తనిఖీ చేశారు. వంటశాల, స్టోర్ రూమ్, పరిసరాల పరిశుభ్రత పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. పంచాయితీ కార్యదర్శి జానీవర్మ, పాఠశాల ప్రిన్సిపాల్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఫ్యామిలీఫెస్టి

ప్రజాపక్షం/చింతలపాలెం : మండల కేంద్రంలోని ఉషోదయ విద్యాలయం నందు ఫ్యామిలీ ఫెస్టిని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతిర్యాల ఏడుకొండలు మాట్లాడుతూ ఫ్యామిలీ ఫెస్ట్‌లు అనేవి ఆహారం, సంగీతం, ఇంటరాక్టివ్ కార్యకలాపాల ద్వారా బంధాలను పెంపొందించడానికి రూపొందించిన సామూహిక కార్యక్రమమన్నారు. దీనివల్ల పిల్లలకు తల్లిదండ్రుల పట్ల ప్రేమానురాగాలను, బంధుత్వాలను పెంపొందిస్తాయని చెప్పారు. పిల్లలు వారి తల్లిదండ్రులను, పెద్దలను, గురువులను గౌరవించడం నేర్చుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బాలికలకు టీకా పంపిణీ



ప్రజాపక్షం/పెన్‌పహాడ్ : మండలంలోని దోసపహాడ్ మహాత్మాజ్యోతిబాపూలే బిసి వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలలో సోమవారం హెచ్‌పివి (హ్యూమన్ పాపిలోమా వైరస్) టీకా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. పెన్‌పహాడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థినులకు గర్భాశయ క్యాన్సర్ నివారణ టీకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య అధికారి తాడూరి వెంకన్న, ఎంఎల్‌హెచ్‌పి అనూష, సూపర్వైజర్లు పూలమ్మ, వెంకయ్య, ఏఎన్ఎం ధనమ్మ, ఆశా వర్కర్లు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ అగ్ని భద్రతా వారోత్సవాలు

ప్రజాపక్షం/చింతలపాలెం : మండల కేంద్రంలోని అంజని పోర్ట్‌లాండ్ సిమెంట్ లిమిటెడ్ కంపెనీ నందు జాతీయ అగ్ని భద్రతా వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. వెంకట్‌రాజు మాట్లాడుతూ ఉద్యోగులు ఫ్యాక్టరీలో అగ్ని ప్రమాదాలకు గురయ్యే ప్రాంతాలను గుర్తించి వాటిని నివారించేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏవిపి మెకానికల్ పెద్దిరాజు, ఏజిఎం హెచ్ఆర్ శ్రీమన్నారాయణ, సేఫ్టీ అధికారి, ఇతర అధికారులు, కార్మికులు పాల్గొన్నారు.



# సిఎం సహాయనిధి సద్వినియోగం చేసుకోవాలి



ప్రజాపక్షం/హాలియా: పేద ప్రజలకు వైద్యం కోసం ఆర్థికంగా సహాయపడేందుకు ఏర్పాటుచేసిన ముఖ్యమంత్రి సహాయ నిధి నిధులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక సంస్థల ఎమ్మెల్సీ మంకెన కోటిరెడ్డి అన్నారు. సోమవారం హాలియాలోనే అనన్య వెంచర్లు ఏర్పాటుచేసిన ఒక కార్యక్రమంలో 53 మంది లబ్ధిదారులకు 17 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కోటిరెడ్డి మాట్లాడుతూ పేద ప్రజలకు ఆపదలో అండగా ఉండి ఆర్థిక ఇబ్బందుల నుంచి వెసులుబాటు కల్పించేందుకు సీఎం సహాయ నిధి ఉపయోగపడుతుందని చెప్పారు. పేద ప్రజలకు అందిస్తున్న ఈ సీఎం సహాయ నిధి నిధులను లబ్ధిదారులు ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నుంచి వచ్చిన లబ్ధిదారులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల పరిశీలన

ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం) : జిల్లా అదనపు కలెక్టర్ వెంక రెడ్డి మండల కేంద్రంతో పాటు మండలంలోని సర్వేపల్లి, రాయిపల్లి, మార్కెట్ యార్డులో ఉన్న ఐకెపి ధాన్యం సెంటర్లను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఐకెపి నిర్వాహకులకు దాన్యం కొనుగోలు గురించి పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ లావణ్య, డిప్యూటీ తాసిల్దార్ షఫియోద్దీన్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ మల్లికార్జునరావు, ఏపిఎం నరసింహ, జిపిఓలు శ్రీనివాసచారి, రాజయ్య, సత్యనారాయణ, సిసి హరిబాబు ఐకెపి సిబ్బంది పాల్గొన్నారు.





## మాజీ ఎమ్మెల్యే జన్మదినం

ప్రజాపక్షం/రామన్నపేట : రామన్నపేట మండల కేంద్రంలో నకిరేకల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య జన్మదిన వేడుకలు పట్టణ కేంద్రంలోని సుభాష్ సెంటర్ వద్ద బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం, పల్లివాడ, ఇంద్రపాల నగరం సర్పంచులు కంభంపాటి శ్రీనివాస్, గర్దాస్ విక్రమ్, జిల్లా నాయకులు బద్దుల రమేష్, ఎస్.కె చాంద్, మండల పరిషత్ మాజీ కోఆప్షన్ మెంబర్ ఎండి అమీర్ పాల్గొన్నారు.

## పోషణ పక్వాడ

ప్రజాపక్షం/మోటకొండూర్ : బిడ్డల ఎదుగుదలకు పోషక ఆహారం ప్రధాన పాత్ర పోషిస్తుందని ఆలేరు ఐసిడిఎస్ సిడిపిఓ రేకల స్వరాజ్యం అన్నారు. ఆమె సోమవారం మోటకొండూ రు మండలంలోని తేర్యాలలో పోషణ పక్వాడ 9నుండి 23 కార్యక్రమంలో భాగంగా సామూహిక శ్రీమంతాలు నిర్వహించారన్నారు. సర్పంచి మంత్రి లత, ఉప సర్పంచ్ బాజ మోహన్, సూపర్వైజర్లు జ్యోతి, అండాలు, అంగన్వాడి టీచర్స్ సమత, రేణుక తల్లులు పాల్గొన్నారు.

## సిసిరోడ్డు పనుల ప్రారంభం



ప్రజాపక్షం/బొమ్మలరామారం : మండలంలోని సోలిపేట గ్రామం పంచాయతీ పరిధిలోని రాముని తండాలో సోమవారం డిఎంఎఫ్ నిధుల నుండి మంజూరు అయిన ఐదు లక్షల రూపాయలు సిసి రోడ్డు పనులను భువనగిరి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాజేష్ పైలెట్, స్థానిక సర్పంచ్ పావని ఇంద్రసేనారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని మండలానికి అధిక నిధులు కేటాయించి అభివృద్ధికి సహకరిస్తున్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. మండల పార్టీ అధ్యక్షులు మల్లేశం, ఉప సర్పంచ్ శిరీష రాజు యాదవ్, మాజీ జెడ్పిటిసి సభ్యులు రాజేశ్వర్ యాదవ్, మాజీ ఎంపీటీసీ రామస్వామి పాల్గొన్నారు.

# ఘనంగా పెద్దిరెడ్డి రాజా జన్మదిన వేడుకలు

ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ : సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటి మాజీ చైర్మన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పెద్దిరెడ్డి రాజా జన్మదిన వేడుకలు సోమవారం జిల్లా కేంద్రంలో ఆయన అభిమానులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. లయన్స్‌క్లబ్ సౌజన్యంతో సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ యార్డులో రైతులకు, కార్మికులకు అల్పాహారం పంపిణీ చేశారు. అనంతరం విద్యానగర్‌లో కేక్‌ను కట్ చేసి, మిఠాయిలను పంపిణీ చేశారు. సూర్యాపేట మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీఉల్లా, వ్యవసాయ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, సుధాబ్యాంక్ ఎండి పెద్దిరెడ్డి గణేష్, సుధా బ్యాంక్ వైస్ చైర్మన్ కక్కిరేణి చంద్రశేఖర్, 18వ వార్డు కౌన్సిలర్, ప్రముఖ వైద్యులు డాక్టర్ పూర రామ్మూర్తి యాదవ్ మాట్లాడుతూ పెద్దిరెడ్డి రాజా వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్‌గా పనిచేసి ఆ పదవికి ఎంతో వన్నె తెచ్చారని, రైతులపక్షాన నిలబడి పనిచేసిన ఆయన సూర్యాపేటలో నూతన వ్యవసాయ మార్కెట్ ఏర్పాటుకు ఆయన చేసిన కృషి ఎనలేనిదన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో టిడిపి నాయకుడిగా ఓ వెలుగు వెలిగి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తరువాత



కూడా విజయవాడలోని శ్రీకనకదుర్గ అమ్మవారి దేవాలయ పాలకవర్గంలో రెండు పర్యాయాలు పాలకవర్గ సభ్యునిగా పదవి చేపట్టారన్నారు. టిడిపి జిల్లా అధ్యక్షుడిగా, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడిగా అంచెలంచెలుగా ఎదిగిన ఆయన పేరుగల్ల పెద్దిరెడ్డిగా ప్రజల మనసులను చూరగొన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు నాగుల వాసు, గండూరి రమేష్, కాంగ్రెస్ నాయకులు గోదల రంగారెడ్డి, నేరెళ్ళ మధుగౌడ్, జ్యోతికరుణాకర్, బైరబోయిన శ్రీనివాస్, సర్పంచులు భూక్యా రాజు నాయక్, సగరపు ప్రసాద్, బైరు వెంకన్న గౌడ్, మెడికల్ అసోసియేషన్ నాయకులు యామా ప్రభాకర్, రాచకొండ శ్రీనివాస్, తోట శ్యామ్, గుడిపూడి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



## పేదల పెన్నిధి చంద్రబాబు

ప్రజాపక్షం/కొండమల్లేపల్లి; ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలను సోమవారం మండల కేంద్రంలో టిఎన్ఎస్ఎఫ్ నల్గొండ పార్లమెంట్ అధ్యక్షుడు వస్కుల రాజేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కేక్ కట్ చేశారు. ఈకార్యక్రమంలో కటమోని వెంకటేష్, యూత్ అధ్యక్షుడు పెరికేటి శ్రీనివాస చారి, బానావత్ కిషన్‌నాయక్ పాల్గొన్నారు.



ప్రజాపక్షం/ మిర్యాలగూడ: పేదల పెన్నిధి టీడీపీ, పార్టీ జాతీయ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ సీఎం నారా చంద్రబాబునాయుడు అని ఆ పార్టీ పట్టణ కన్వీనర్ వడ్డెబోయిన శ్రీనివాస్ అన్నారు. చంద్రబాబు జన్మదినాన్ని పురస్కరించుకొని సోమవారం పార్టీ కార్యాలయంలో శ్రేణుల మధ్య కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో నాయకులు నసీరొద్దిన్‌బాబా, ఉప్పలపాటి గోపాలకృష్ణ, అనంతరాములు, నూకపంగు కాశయ్య, నాగేందర్, చవల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



ప్రజాపక్షం/భువనగిరి : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదిన వేడుకలు తెలుగుదేశం పార్టీ తెలంగాణ రైతు విభాగ ప్రధాన కార్యదర్శి ఎలిమినేటి సుధాకర్ రెడ్డి, భువనగిరి నియోజకవర్గ నాయకులు ఎనబోయిన కనకరాజు ఆధ్వర్యంలో భువనగిరి పరిధిలోని రాయగిరి సహృదయ అనాధ ఆశ్రమంలో కేకు కట్ చేసి టిఫిన్స్, పండ్లు పంపిణీ చేసి ఘనంగా వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భానురు సోమయ్య, సైదులు, మల్లికార్జునరెడ్డి పాల్గొన్నారు.



ప్రజాపక్షం/భువనగిరి రూరల్ : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు భువనగిరి నియోజకవర్గంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. భువనగిరి జిల్లా కేంద్రంలోని ఏరియా హాస్పిటల్ రోగులకు పండ్లు పంపిణీ చేశారు. భువనగిరి మండల పార్టీ అధ్యక్షులు రేపు బీరప్ప, మాజీ మండల పార్టీ అధ్యక్షులు రమేష్ యాదవ్ పాల్గొన్నారు.



ప్రజాపక్షం/మునగాల: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 76వ జన్మదిన వేడుకలను సోమవారం మండల కేంద్రంలోని తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, బరాఖత్‌గూడెం సర్పంచ్ చల్లా గురవయ్య, డాక్టర్ గోలి పూర్ణశంకర్, కష్టారెడ్డి, గాడిపర్తి మోహన్‌రావు పాల్గొన్నారు.



ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఆర్థికంగా అభివృద్ధి చేయడంలో నారా చంద్రబాబు నాయుడు నిరంతరం కృషి చేశారని టిడిపి నల్లగొండ నియోజకవర్గ మాజీ ఇన్చార్జ్ యల్.వి యాదవ్ అన్నారు. సోమవారం పట్టణంలోని టిడిపి కార్యాలయంలో కేక్ కట్ చేసి ఘనంగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు కూరెళ్ల విజయ్ కుమార్,గుండు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులకు సత్వరమే పరిష్కారం

### కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** ప్రజావాణి ఫిర్యాదులపై అధికారులు నిర్లక్ష్యం చేయకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల వద్ద నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. రాష్ట్రస్థాయి గ్రీవిన్స్‌లకు కూడా అధిక ప్రాధాన్యత ఇస్తూ ఎప్పటికప్పుడు దరఖాస్తులను పరిష్కరించాలని తెలిపారు. వేసవిలో ప్రజల కొరకు ప్రతి గ్రామ పంచాయితీలో బస్‌స్టాప్, పబ్లిక్ ప్రాంతాలలో, ఉపాధి హామీ పనులు జరిగే చోట, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. ఎండ తీవ్రత దృష్ట్యా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఉదయం 11.30 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు కొనుగోళ్లు నిలిపివేయాలన్నారు. తదుపరి 4.00 గంటల నుండి రాత్రి వరకు అవసరమైతే ఫ్లడ్ లైట్లు పెట్టుకొని రాత్రి 10.00 వరకు కూడ నిర్వహించుకోవచ్చని అన్నారు. డిఎంహెచ్ఓ, పిహెచ్‌సిల నుండి ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు, సెలైన్లు అందుబాటులో ఉంచాలన్నారు. కలెక్టరేట్‌లో పనిచేసే ప్రభుత్వ ఉద్యోగులు కూడా ఎండ నుండి కాపాడుకోవడానికి జాగ్రత్తలు తీసుకోవాలని తలకు క్యాపులు ధరించాలని, కలెక్టరేట్‌లో కూడా అవసరమైతే మరికొన్ని చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని కలెక్టరేట్ పరిపాలన అధికారిని ఆదేశించారు. ప్రతి మండలం నుండి తహాశీల్దార్ ద్వారా ప్రతిరోజు టెంపరేచర్ రిపోర్ట్ అందించాలని, ఆర్‌డబ్ల్యుఎస్, డిపిఓ త్రాగునీరు కలుషితం కాకుండా చూడాలని అన్నారు. ఏప్రిల్ 26 నుండి ప్రారంభమగు హౌస్ లిస్టింగ్‌లో ప్రతి ఉద్యోగి సొంతంగా వారి యొక్క కుటుంబ వివరాలు 33 ప్రశ్నలకు వివరాలు అందించాలని, ఎన్యుమరేటర్లు ఇంటికి వచ్చినప్పుడు, వారికి ఆ నివేదికను అందించాలని కలెక్టరేట్‌లోని ప్రతి శాఖవారి పరిధిలో గల మండల, గ్రామ కార్యాలయాల పరిధిలో గల సిబ్బంది ద్వారా ప్రజలకు జనన గణన గురించి అవగాహన కల్పించాలని అన్నారు. తదుపరి కలెక్టర్ సిపిఓ ద్వారా జనన గణన అవగాహన ఫ్లెక్సీ బోర్డును ఆవిష్కరించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 61 దరాఖస్తులు వచ్చినట్లు తెలిపారు. అదనపు కలెక్టర్ కె. సీతారామారావు, సిఈఓ జడ్‌పి శిరీష, డిపిఓ యాదగిరి, డిఎంహెచ్ఓ పి. వెంకటరమణ, హౌసింగ్ పిడి సిద్ధార్థ, సిపిఓ కిషన్, డిఎస్ఓ, డిటిడిఓ శంకర్, ఎస్‌సి కార్పోరేషన్ డెవలప్‌మెంట్ అధికారి దయానందరాణి పాల్గొన్నారు.

## నిర్భయంగా ఫిర్యాదు చేయాలి

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** ప్రజలు ఎలాంటి ఫైరవీలు లేకుండా పోలీసు స్టేషన్‌కు నిర్భయంగా వచ్చి ఫిర్యాదు చేయాలని జిల్లా ఎస్‌పి కె. నరసింహ తెలిపారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజావాణిలో భాగంగా ఫిర్యాదుదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడారు. ఎలాంటి సమస్యలు ఉన్న ప్రజలు నిర్భయంగా పోలీసు సేవలను వినియోగించుకోవాలని సూచించారు. చట్టబద్ధమైన విధానంలోనే ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. శాంతిభద్రతలను కాపాడుతూ ప్రజలకు మరింత చేరువుగా ఉండడమే లక్ష్యంగా పోలీసు శాఖ పనిచేస్తుందన్నారు.



## పోలీసు అదుపులో నిందితుడు మృతి



**ప్రజాపక్షం/సూర్యాపేట :** సూర్యాపేట పట్టణంలోని వృద్ధురాలి హత్య, చోరీ కేసులో పోలీసుల ఆధ్వర్యంలో ఉన్న నింధితుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. నల్లగొండ జిల్లా మిర్యాలగూడకు చెందిన సైదాచారి (48) గత ఏడాది క్రితం కుటుంబ సభ్యులతో కలిసి సూర్యాపేటకు వచ్చి జె.జె.నగర్‌లో నివాసముంటున్నాడు. మద్యానికి బానిసైన ఆయన తరుచూ భార్యతో గొడవ పడడంతో మూడు నెలల క్రితం ఆమె పుట్టింటికి వెళ్ళిపోయింది. అదే వీధిలో ఒంటరిగా ఉంటున్న వృద్ధ మహిళ ఇరుగు పాపమ్మ (85)తో పరిచయం చేసుకొని ఈనెల 18న ఆమెను హత్యచేసి మెడపై ఉన్న 3 తులాల బంగారు ఆభరణాలు చోరీచేశాడు. దొంగలించిన సొత్తును మిర్యాలగూడలోని మణిపురం ఫైనాన్స్‌లో తాకట్టు పెట్టి లోన్ తీసుకొని ఏ.పి.లోని ఏలూరుకు పారిపోయాడు. దీనిని గుర్తించిన పోలీసులు అక్కడికి వెళ్ళి సైదాచారిని అదుపులోకి తీసుకొని ఆదివారం రాత్రి సూర్యాపేటకు తరలిస్తుండగా కోదాడ సమీపంలో అస్వస్థతకు గురయ్యాడు. పోలీసులు వెంటనే నింధితుడిని చికిత్స కోసం కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయన సోమవారం తెల్లవారుజామున మరణించాడు. ఈ విషయాన్ని పోలీసులు గోప్యంగా ఉంచడంతో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పోస్టుమార్టం గదిని పోలీసుల అదుపులో ఉంచి మీడియాను అనుమతించకపోవడంపై దీనికి మరింత బలం చేకూర్చుతుంది. ఇదిలా ఉంటే పోలీసులు మాత్రం సైదాచారికి గతంలో బైపాస్ సర్జరీ అయినట్లు దీంతో మరోమారు గుండెపోటు రావడంతో మృతి చెందాడని పోలీసులు నిర్ధారించినట్లు చెప్పుకొస్తున్నారు.

## ఎటిసి, ఐటిఐ కళాశాలల నిర్మాణానికి స్థల పరిశీలన

**అభివృద్ధి పనులు శరవేగంగా జరగాలి: శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్‌గోపాల్ రెడ్డి**

**చండూరులో ప్రభుత్వ భూముల కేటాయింపుపై అధికారులకు ఆదేశాలు**



**ప్రజాపక్షం/చండూరు** :మునుగోడు నియోజకవర్గానికి మంజూరైన ఏటీసీ(అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్),ఐటీఐ కళాశాలల నూతన భవనాల నిర్మాణానికి అవసరమైన ప్రభుత్వ స్థలాన్ని సోమవారం చండూరు మున్సిపాలిటీ పరిధిలోని అంగడిపేటలో శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్‌గోపాల్ రెడ్డి రెవెన్యూ అధికారులతో కలిసి పరిశీలించారు.ఏటీసీ,ఐటీఐ కళాశాలల నిర్మాణాలను ఒకే క్యాంపస్‌లో ఏర్పాటు చేసే విధంగా ఐదు ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించాలని ఆర్‌డిఓ,తహసిల్దార్‌కు సూచించారు.ఈసందర్భంగా నల్లగొండ జిల్లా కలెక్టర్‌కు ఫోన్ చేసి,5 ఎకరాల ప్రభుత్వ భూమి కేటాయింపు విషయంలో వేగంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అనంతరం ఇటీవల చండూరు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవన నిర్మాణం కోసం బంగారుగడ్డ శివారులో శంకుస్థాపన చేసిన ప్రదేశాన్ని సందర్శించారు. భవిష్యత్తు 50 సంవత్సరాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని మెయిన్ రోడ్డుకు ఆనుకుని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణం ఉండేలా ప్రణాళిక రూపొందించాలని సూచించారు.అభివృద్ధి పనులు ఆలస్యం కాకుండా శరవేగంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్‌గోపాల్ రెడ్డి అధికారులకు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో చండూరు ఆర్‌డిఓ శ్రీదేవి,తహసిల్దార్ రమాకాంత్ శర్మ,సర్వేయర్ నాగరాజు,చండూరు మున్సిపల్ చైర్మన్ కోడి శ్రీనివాస్,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోరి మీ ఓంకారం,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు అనంత చంద్రశేఖర్ గౌడ్,మాజీ మండల అధ్యక్షుడు పల్లె వెంకన్న,చండూరు మున్సిపాలిటీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## దరఖాస్తుల ఆహ్వానం

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** జిల్లా యువజన, క్రీడల కార్యాలయము ఆధ్వర్యంలో 24 ఏప్రిల్ నుండి 7 జూన్ 2026 వరకు సూర్యాపేట జిల్లాలోని 14 సంవత్సరాలలోపు వయస్సు కలిగిన బాలబాలికలకు వేసవి క్రీడా శిక్షణ శిభిరాలు గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో నిర్వహించుటకు వ్యాయామ ఉపాధ్యాయులు, సీనియర్ క్రీడాకారుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా యువజన, క్రీడల అధికారి బి. వెంకట్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉత్సాహవంతులైన వారు క్రీడా వివరములు, గ్రామము, ప్రదేశము తెలియపరుచుచూ పూర్తి వివరాలతో తమ దరఖాస్తును జిల్లా యువజన, క్రీడల కార్యాలయములో తేది.23.04.2026లోపు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఇతర వివరాలకు 9100949979ను సంప్రదించాలని పేర్కొన్నారు.

## గుడిపాటికి కవిరాజు స్మారక సాహితీ పురస్కారం

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** ప్రముఖ పాత్రికేయులు, పాలపిట్ట సంపాదకులు, రచయిత గుడిపాటికి కవిరాజు స్మారక సాహితీ పురస్కారం ఇవ్వనున్నట్లు మనం వికాస వేదిక అధ్యక్షులు పెద్దిరెడ్డి గణేష్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. క్రమం తప్పకుండా గత 58 సంవత్సరాలుగా ఏప్రిల్ 21వ తేదీన జరిగే కవిరాజ్ కవి సమ్మేళనంను నేడు (మంగళవారం) సాయంత్రం సుధా బ్యాంక్‌లో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ప్రముఖ పాత్రికేయులు, కవి, హెచ్‌ఆర్‌కె, విశిష్ట అతిధిగా సుధా బ్యాంక్ చైర్మన్ మీలా మహదేవ్, ఆత్మీయ అతిధులుగా వికాస్ విద్యాసంస్థల చైర్మన్ కె. రామదాస్ విచ్చేస్తున్నట్లు వివరించారు. పురప్రముఖులు, కళాకారులు పాల్గొనే ఈ కార్యక్రమంలో జిల్లా కవులచే కవి సమ్మేళన కార్యక్రమం ఉంటుందన్నారు.

## పంచాయతీ కార్యదర్శిపై ఎంపిడిఓకి ఫిర్యాదు

**ప్రజాపక్షం/చివ్వెంల :** మండలంలోని అక్కలదేవిగూడెం గ్రామ పంచాయితీ కార్యదర్శి కె. మల్లయ్య నిధులు దుర్వినియోగం చేశారంటూ గ్రామ పంచాయితీ సర్పంచ్ ఎ. అంజయ్యతోపాటు గ్రామ పాలక వర్గ సభ్యులు సోమవారం మండల ఎంపిడిఓ సంతోష్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ చిన్న చిన్న పనులకు వేలల్లో ఖర్చు చేసి రూ.5 లక్షలకు పైగా గ్రామ మెయింటనెన్స్, శానిటేషన్, వీధిదీపాలు, డిజిల్ ఖర్చుల పేరుతో దొంగ బిల్లులు సృష్టించారని ఆరోపించారు. గ్రామానికి మిషన్ భగీరథ నీరే ప్రధాన ఆధారమని గ్రామంలో ఎక్కడ కూడా తాగునీటి కోసం విద్యుత్ మోటార్లు లేవన్నారు. మండలంలోని మేజర్ గ్రామ పంచాయితీలలో కూడా ఆయా కార్యదర్శులు ఇంత పెద్దఎత్తున ఖర్చు చేసిన దఖలాలు లేవన్నారు. దీనిపై విచారణ చేసి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కె. అనూష, వార్డు సభ్యులు యం. యల్లయ్య, ఎ. రేణుక, ఎ. సావిత్రి, శిరీష, అనిల్ పాల్గొన్నారు.

## వేధింపులకు గురి చేస్తున్న పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలి

### ఆస్తి మ్యూటేషన్ పేరుతో ఇబ్బందులు పెడుతున్నారని ఆరోపణ

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్** :శాలిగౌరారం మండలం వంగమర్తి గ్రామ పంచాయతీ కార్యదర్శి తనను వేధిస్తున్నాడని,ఆయనపై తగిన చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని కోరుతూ ఆగ్రామానికి చెందిన భూత్కూరి వెంకటరెడ్డి సోమవారం నల్లగొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంగమర్తి గ్రామపంచాయతీలోని తన ఇంటి నంబర్ 1108 గల నివాస గృహం తన తాత నుంచి తండ్రికి,తండ్రి నుంచి తనకు వారసత్వంగా వచ్చిందని తెలిపారు.దాదాపు 45 సంవత్సరాల క్రితం తన తండ్రి ఆఇంటిని నిర్మించారని చెప్పారు.ఇప్పటివరకు ఎలాంటి బకాయిలు లేకుండా ఇంటి పన్ను,వాటర్ ట్యాక్స్‌ను క్రమం తప్పకుండా చెల్లిస్తున్నానని పేర్కొన్నారు. అయినప్పటికీ గత సంవత్సరం కాలంగా గ్రామ పంచాయతీ కార్యదర్శి దేవేందర్ ఆ ఇల్లు తనది కాదని,వేరే వారికి ఆస్తి మ్యూటేషన్ బదిలీ చేస్తానని బెదిరిస్తున్నాడని ఆరోపించారు.నీవు ఏమైనా ఇస్తే నీ జోలికి రాను,లేకపోతే నీ దాయాదుల పేరుతో పంచనామా తీర్మానం చేసి ఆస్తి బదిలీ చేస్తాను అంటూ బెదిరిస్తున్నాడని కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.